సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 19, జూలై 2024 పేజీలు - 8

# కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

- లక్ష రుణమాఫీ పంపిణీలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 56 వేల 457 మందికి రుణమాఫీ
- జిల్లావ్యాప్తంగా పండగలా జరిగిన లక్ష రుణమాఫీ కార్యక్రమం



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని మూడు విడతలుగా ఆగస్టు 15 లోపు పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాటు చేసి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం రైతులకు లక్ష రుణమాఫీ పంపిణీలో భాగంగా మోతె మండలంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష రూపాయల లోపు రుణమాఫీ అయిన రైతుల సంఖ్య 56,457 మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో 11, 623 మందికి, తుంగతుర్తి నియోజకవర్గంలో 11,209 మందికి, కోదాడ నియోజకవర్గంలో 16,864 మందికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 16, 821 మందికి రుణమాఫీ జరిగిందన్నారు. 1,50,000 లోపు ఉన్న రుణమాఫీ రెండవ విడత ఈ నెల చివర్లో జరుగుతుందిఅని, మూడో విడతలో రెండు లక్షల రుణాలు ఉన్న వారికి ఆగస్టు 15 లోపు రుణ విముక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు. కోదాడ మండలం కాపుగల్లు రైతు వేదికలో, అనంతగిరి మునగాల నడిగూడెం మండలాలలో లక్ష రుణమాఫీ పత్రాలను రైతులకు అందజేశారు. డివిజన్ అధికారులు, మండల అధికారులు, మాజీ ప్రజాప్రతితులు రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాలపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమ నేపథ్యంలో ఇదే అదనుగా కొందరు సైబర్ నేరస్థులు వివిధ బ్యాంకుల పేరుతో, వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు గుర్తు లోగో పేరు, బ్యాంకు అధికారుల ఫోటోతో తప్పుడు/నకిలీ వాట్సఅప్ అకౌంట్‌ని సృష్టించి అట్టి వాట్సాప్‌లో బ్లూ కలర్‌లో కొన్ని మోసపూరితమైన లింకులు, ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు అని వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోదాడ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీధర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. సైబర్ నేరగాళ్లు పంపిన లింకులను ఎవరైనా టచ్ చేసిన లేక డౌన్లోడ్ చేసుకున్న వారి వాట్సాప్ నేరస్తుల కంట్రోల్‌కి వెళ్లి పోతుంది. మిగతా 2లో

# ఓకేసారి 31 వేల కోట్ల రూపాయలు రెండులక్షల లోపు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిన రాష్ట్రం ఏదీ లేదు





## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఓకేసారి 31 వేల కోట్ల రూపాయలు రెండులక్షల లోపు రైతు రుణమాఫీ చేసిన చరిత్ర సృష్టించిన రాష్ట్రం దేశంలో ఏదీలేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో మొదటి విడత లక్ష రూపాయలలోపు రుణాల నిధులు విడుదల సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికలో నిధుల విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుండి ఆయా జిల్లాలలోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖీ మాట్లాడారు. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సైతం రాష్ట్ర ముఖ్య మంత్రి రుణమాఫీపై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సుల్లో భాగంగా 5 కిలో మీటర్ల మేర నల్గొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ తీయడం జరిగిందని, తనే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వేదిక వద్దకు రాగా, వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. రైతు రుణమాఫీ ద్వారా నల్గొండ జిల్లాలో 83121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78757 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, 481.63 కోట్ల రూపాయలు ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లాకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 31వేల రూపాయలు రైతుల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చేసిన సాహసోపేత కార్యక్రమం అన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా ల క్ష రూపాయల లోపు ఉన్న రైతుంలదరికి ఈ రోజే వారి బ్యాంకు ఖాతాలో నిధులు జమ అవుతాయని తెలిపారు. జమకానట్లయితే సెల్‌నం. 72888000023కి సంప్రదించాలని ఆయన కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

# సోమవారంలోపు లక్ష రూపాలయలోపు రైతులందరికి రుణమాఫీ




## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

సోమవారంలోపు లక్ష రూపాలయలోపు రైతులందరికి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి బ్యాంకర్లను కోరారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాం కర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధిం చి ఈ నెల 15న జీవో జారీచేయడం జరిగిందని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అందులో భాగంగా గురు, శుక్రవారాలలో లక్ష రూపా యల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో పంట రుణమాఫీ మొత్తం జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు. అందువల్ల బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సోమవారంలోపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికి మాఫీ చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ మొత్తాన్ని ఇతర లోన్లకు జమ చేయకూ డదని ఆయన అన్నారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలతో రైతులు బ్యాంకులకు వచ్చినప్పుడు వారికి సహాయం చేయాలని, ఇందుకుగాను అన్ని బ్యాంకులలో నోడల్ అధికారులను నియమించాలని చెప్పారు. సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయడంతో పాటు, రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. వచ్చే సోమ వారం నుండి వారం రోజుల పాటు రుణాల రెన్యువల్ నిర్వహించాల్సిందిగా ఆయన ఆదేశించారు. పంట రుణమాఫీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు కంట్రోల్ రూం నెం. 72888 00023కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులు జిల్లాలో 83,000 మంది ఉన్నారని ఇందుకుగాను ప్రభుత్వం 453 కోట్ల రూపాయలు ఒకేసారి వారి ఖాతాలలో జమచేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు ఇస్తున్న సహకారం పట్ల అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ రంగాలలో 300శాతం లక్ష్యాలను సాధించటం పట్ల కూడా ఆయన బ్యాంకర్లను అభినందించారు. డిఆర్డీఓ నాగిరెడ్డి, ఎస్బీఐ రీజినల్ మేనేజల్ అలీముద్దీన్, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్, ఆర్బీఐ ఏజీఎం తేజరెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు, కో-ఆర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

సూర్య



# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య, ఈద శరత్ బాబు, గజ్జల బాలరాజు,యడవల్లి సురేష్ కుమార్,దోటి కరుణాకర్, ఐతగోని విజయ్, బొల్లం సైదులు, జంగిలి సాంబయ్య, గుర్రాల సురేష్, సాదు రాము, దుబ్బ రాజశేఖర్, ఓరగంటి శంకర్, నందిపాటి వెంకన్న, బోయ లింగస్వామి, బొలుగూరి శీను, జిల్లా సుఖేందర్ గౌడ్ పాల్గొన్నారు.

***చివ్వెంల :*** సూర్యాపేట మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలోని గురువారం కుడకుడలోని టీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మద్దికుంట్ల చింటూ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర తన అభిమానాన్ని చాటి యువజన నాయకుడు కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పిటల్, ఆలేటి ఆశ్రమంంలో పండ్లు, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు నాని, దేశోజు అన్న పూర్ణ, నరేందర్, మహంకాళి శివ, ఎస్కె షరీఫ్, వెంకన్న, రాజేష్, రమేష్, విష్ణు, కిరిటీ, మునీర్, సాయి, శ్రీను, ఇర్ఫాన్, పృథ్వీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

***అడ్డగూడూరు :*** మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఉమ్మడి నల్గొండ



జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, పాశం విష్ణువర్ధన్, నర్సిరెడ్డి, బాలెంల బాబుమహజన్, రవి, కృష్ణ, అయోధ్య, రమేష్, నరేష్, పరుశురాములు, కిరణ్, లోకేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల



జగదీశ్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు, వీటి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లమోతు భాస్కరరావు,చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, చీర పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిలతో కలిసి భారీ కేక్ కట్ చేసారు. అంతకు మునుపు సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారిపద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటకండ్ల జగదీశ్ రెడ్డి రాజకీయ ప్రస్థానంపై వీడియో క్లిప్‌ను ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించగా భారీ సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, కొండూరి సత్యనారాయణ, కంచనపల్లి రవీందర్రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు.. దేప వెంకటరెడ్డి అయితగొని యాదయ్య, గాదె రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి, రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి, వీరాచారి కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు, గంజి రాజేందర్ దొడ్డి రమేష్, పేర్ల అశోక్, మాజీ ఎంపిటిసి సందీప్ రెడ్డి, సునంద రెడ్డి మాజీ సర్పంచ్ జంగయ్య, సతీష్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ



రాష్ట్ర తొలి విద్యుత్ శాఖ మంత్రివర్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి 59వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగి సహాయకులకు అన్నదానం చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మర బోయిన నాగార్జున, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లొడంగి గోవర్ధన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పదంలో తెలంగాణలోనే ప్రదమస్థానంలో ఉండే విధంగా నిరంతరం కృషిచేసిన గొప్ప నాయకుడన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ మహమ్మారి సమస్యను ప్రాలదోరి, ఐటీ హబ్ లాంటి అభివృద్ధిని చూపించడమే కాకుండా నిరంతరం రక్తపుటేరులతో పారుతున్న సూర్యపేటను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసి తెలంగాణ తిరుపతిగా యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దిన ఘనత జగధీషన్నకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద పవర్ ప్లాంట్ అయినా దామరచర్ల పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి 24గంటల కరెంట్‌ను అందించిన దమ్మున్న నాయకుడని కొనియాడారు. జీవితకాలం సుఖసంతోషాలతో వర్థిల్లి ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్, క్రాంతి కుమార్, నర్సింహ గౌడ్, అరవింద్, సత్యనారాయణ, లింగస్వామి, ఆంజనేయులు, వెంకన్న, శివ కుమార్, పరమేష్ పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల జీతాలు పెంచాలని ఎమ్మెల్యే బాలు నాయక్‌కి వినతి పత్రం



దేవరకొండ మేజర్ న్యూస్ః ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశావర్కర్లు చాలా సంవత్సరాల నుండి చాలిచాలని జీతాలతో తమ విధులను నిర్వహిస్తున్నామని తమ జీతాలు పెంచాలని ఎమ్మెల్యే బాలునాయక్‌ని కోరగా వెంటనే సానుకూలంగా స్పందించి, త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.

# డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాల పై విద్యార్థులకు అవగాహన

## కల్పించిన సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడు కొండలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎవరైనా సరే డ్రగ్స్ తీసుకున్న, విక్రయించిన నిల్వ ఉంచుకున్న శిక్షలు తప్పవని తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ ఎస్ఐ ఏడుకొండలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం సిపి ఆదేశాల మేరకు డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం యువత డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ఇలా వాడుతూ దొరికితే జీవితంలో ప్రభుత్వ ఉద్యోగానికి పనికి రాకుండా అవుతున్నారని అందుకు డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు సేవించడం ద్వారా అనారోగ్య సమస్యలతో పాటు విలువైన జీవితం అంధకారం కానుందని హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని సీఐ శీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాలపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

అంతే కాకుండా మన కాంటాక్ట్‌లో వున్న ప్రతి ఒక్కరికి మనం పంపినట్లే తప్పుడు మెసేజ్ వెళ్ళున్నది. తద్వారా మీకు తెలిసిన వాళ్ల నుండి మీ పేరుతో డబ్బులు పంపించమని వాట్సప్ ద్వారా కోరుతున్నారని, మీరు అలా గుర్తు తెలియని బ్లూ కలర్ లింకులను గాని లేదా ఏపీకే ఫైలను కానీ డౌన్లోడ్ చేసుకుంటే, సైబర్ నేరస్థులు మీ ఫోన్ పే యూపీఐల ద్వారా మీకు తెలియకుండానే డబ్బులు దోచేసే ప్రమాదం ఉంది తెలిపారు. ఎవరైనా ఏదయినా, ఆన్లైన్ మోసానికి లేదా సైబర్ నేరానికి గురి అయితే ఎప్పుడైనా వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930కీ కాల్చేయాలని కోరారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొండి

## మండల అభివృద్ధి అధికారి డ్యానియల్

డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో అభయాస్తంలో గృహజ్యోతి , మహాలక్ష్మి పథకాల ద్వార ధరకాస్తు చేసుకున్న ప్రజలందరికి లబ్ది చేకురాడానికి జిల్లా కలేక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం ఎర్పాటు చేయబడిందని, అందరు వినియోగించుకొవాలని మండల అభివృద్ధి అదికారి డ్యానియల్ బుదవారం ఓ ప్రకటలో కోరారు. గృజ్యోతి పథకం ద్వార 200 యూనిట్లు విద్యుత్ మాపి బిల్లులు రావడంలేదో , మహాలక్ష్మి పథకం ద్వార 500 రుపాయల గ్యాస్ సబ్సిడి రావడం లేదో వారు కార్యాలయానికి వచ్చి యూయస్‌సి నెంబర్, గ్యాస్ సిలిండర్ కష్టమర్ నెంబర్ సరిచేసి లబ్ది చేకూర్చబడునని ప్రతి వారు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా పాలన కేంద్రానికి వచ్చేటప్పుడు , ప్రజా పాలన రషీదు, ఆహారబద్రత కార్డు, రేషన్ కార్డు, ఆదార్‌కార్డు గ్యాస్ పాసుబుక్, గతమాసం లేదా ప్రస్తుత మాసం విద్యుత్ బిల్లులు తీసుకొని రావాలని సూచించారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

మోత్కూర్ మేజర్‌న్యూస్ ః విద్యార్థి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడ్ల నరేష్ మాట్లాడుతూ బందుకు మద్దతు తెలిపి విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ సెల్ ఇంఛార్జీ షేక్ షరీఫ్, నాయకులు మాశెట్టి ప్రవీణ్, కోమటి అనిల్, జంపాల, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 'స్థానిక సంస్థల' ఎన్నికల లబ్ధి పొందేందుకే ఈ రుణమాఫీ డ్రామా

## - బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు

## పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే 'స్థానిక సంస్థల' ఎన్నికల లబ్ధి పొందేందుకే ఈ రుణ మాఫీ డ్రామానని బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబాల్ల జానయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ రుణమాఫీ అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను తప్పింది అన్నారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షలోపు రుణాలు తీసుకు న్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కొర్రీల మీద కొర్రీలు పెడుతూ కొద్దిమందికే రుణమాఫీ చేయడం దుర్మార్గం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 39 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తుంటే వారిలో 11 లక్షల మందికి మాత్రమే రుణమాఫీని వర్తింప జేస్తుండటం అన్యాయం అని పేర్కొన్నారు. ఈ లెక్కన నూటికి 70 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించక పోవడం దారుణమన్నారు. అయినా సిగ్గు లేకుండా సంబురాలు చేసుకునేందుకు కాంగ్రెస్ సిద్ధపడటం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఏం సాధించారని సంబురాలు చేసుకుంటున్నారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల లోపు రైతులు తీసుకున్న అప్పులన్నింటికీ అసలు, వడ్డీతోసహా మొత్తాన్ని చెల్లిం చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిబంధనలు, కొర్రీల పేరుతో ఇబ్బంది పెట్టకుండా బ్యాంకుల నుండి తీసుకున్న ఆయా రుణాల మొత్తాన్ని చెల్లించి 'డిఫాల్టర్ల' జాబితా నుండి రైతులను తొలగించి కొత్తగా రుణాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలి పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని చిత్తశుద్ధి నిరూపించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# చలో ఇందిరా పార్క్ ధర్నాను విజయవంతం చేయండి

## జిల్లా యువ మోర్చా

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 20న జరగబోయే బీజేవైఎం నిరుద్యోగ మహా ధర్నాను విజయవంతం చేయాలని నల్లగొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కంబాలపల్లి సతీష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధంగానే ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల మొండి చేయి చూపిస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రబబిఎన్‌జి 2

# ఎంఆర్‌పిఎస్ టీఎస్ కన్వీనర్‌గా చింతల శంకర్ మాదిగ

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఎంఆర్‌పిఎస్




ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాను సారం జిల్లా ఇంచార్జ్ కొల్లూరి వెంకటేష్ విచ్చేసి మాటలాడుతు మాదిగ జాతి అబివృద్దే లక్ష్యంగా రాష్ట్ర కమీటి తిన్మారాలను జిల్లా స్దాయిలో అమలు చేయాలని కోరారు.అనంతరం ఎంఆర్‌పిఎస్ టీఎస్ కన్వీనర్‌గా చింతల శంకర్ మాదిగకు నియామకపు ఉత్తర్వులను అందజేసారు.ఈ సందర్బంగా శంకర్ మాదిగ మాటలాడుతు తనపై న్మకం ఉంచి తనకు ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర కమీటి సభ్యులు,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెల్పారు.రాష్ట్ర కమీటి పిలుపు మేరకు మాదగ జాతి అబివృద్దే లక్ష్యంగా అందరిని కలుపుకుని పని చేస్తానని



తెల్పారు. ఈ కార్యక్రమములో బొడ్డు నర్సింగ్ రావు,గంగారం అంజయ్య, కొండాపూరం శ్రీనివాస్, ముడుగుల సీతారాములు, చిలేవేరు ఆశోక్,కాశపాక ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారుఃత్వం ఏర్పడిన దగ్గర నుండి బీజేవైఎం రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల పక్షాన నిలబడి ఎన్నో ఉద్యమాలు చేస్తూ ఉన్నది, అనేకమంది యువమోర్చా కార్యకర్తలను అరెస్టులు, కేసుల పాలు చేసినా కూడా ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి, గరిషే నరేష్, బీజేవైఎం నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్, నడింపల్లి శ్రవణ్, సట్టుసాయి, చింతల సందీప్, జానపల శివ, బోమెరా వెంకన్న కార్యదర్శులు బుడగ భరత్, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి, చిట్యాల గోపిరెడ్డి, వంశి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ టీఎస్ కన్వీనర్‌గా చింతల శంకర్ మాదిగ



భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఎంఆర్‌పిఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాను సారం జిల్లా ఇంచార్జ్ కొల్లూరి వెంకటేష్ విచ్చేసి మాటలాడుతు మాదిగ జాతి అబివృద్దే లక్ష్యంగా రాష్ట్ర కమీటి తిన్మారాలను జిల్లా స్దాయిలో అమలు చేయాలని కోరారు.అనంతరం ఎంఆర్‌పిఎస్ టీఎస్ కన్వీనర్‌గా చింతల శంకర్ మాదిగకు నియామకపు ఉత్తర్వులను అందజేసారు.ఈ సందర్బంగా శంకర్ మాదిగ మాటలాడుతు తనపై న్మకం ఉంచి తనకు ఈ పదవిని ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర కమీటి సభ్యులు,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెల్పారు.రాష్ట్ర కమీటి పిలుపు మేరకు మాదగ జాతి అబివృద్దే లక్ష్యంగా అందరిని కలుపుకుని పని చేస్తానని తెల్పారు. ఈ కార్యక్రమములో బొడ్డు నర్సింగ్ రావు,గంగారం అంజయ్య, కొండాపూరం శ్రీనివాస్, ముడుగుల సీతారాములు, చిలేవేరు ఆశోక్,కాశపాక ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

# అల్లో పతి వైద్యంను విజయవంతం చేయండి

## రమణముదిరాజ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్.జీ.కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్‌ను కలిసి ఆరోగ్య సదస్సుకు ఆహ్వానించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఈనాడు ఏ చిన్న రోగం వచ్చినా అల్లోపతి కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పోతున్న వారి సంఖ్య 100కు 100% పెరుగుతుందని ఆధునిక విజ్ఞానం పేరుతో 80% ప్రజలు లక్షలు ఖర్చుపెట్టి పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఇది చాలా బాధాకరమని గత కొన్ని దశాబ్దాలుగా సిద్ధార్థ యోగ విద్యాలయం, రామచంద్ర ప్రకృతి ఆశ్రమం ద్వారా లక్షల మంది లైఫ్ సైన్స్‌ను వాడి ఈనాడు ఎంతో సంతోషంగా జీవిస్తున్నారని ముఖ్యంగా బిపి షుగర్ థైరాయిడ్ పిసిఒడి అధిక బరువు కిడ్నీ,మానసిక రోగాలు ఎసిడిటీ గ్యాస్ట్రిక్ మలబద్ధకం ఇమ్యూనిటీ తగ్గిపోవడం గుండె జబ్బులు బ్రెయిన్ స్ట్రోక్ సోరియాసిస్ వట్టిగో (తల తిరుగుడు) లాంటి వ్యాధులపై శాస్త్రీయంగా సుస్థిరంగా నయం చేయబడి నిరూపించబడ్డాయని కావునా నల్లగొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1- 30 నిమిషాల వరకు నిర్వహించబడుతున్న "ఆరోగ్య సదస్సుకు" ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, పాముల అశోక్ ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, బొమ్మపాల గిరిబాబు, ముక్కామల నరసింహ, ఎండి అజీజ్ షరీఫ్, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన పాస్టర్స్ నాయకులు



కోదాడ, మేజర్‌న్యూస్ : యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రి ఉత్తమ్ను కలిశారు. మంత్రిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో యునైటెడ్ పాస్టర్స్ నాయకులు వి ఏసయ్య, రాజేష్, ప్రభుదాస్, ఐజయ్య, రమేష్ పాల్గొన్నారు.

## ఒకేరోజు మూడు ఇండ్లలో చోరి...

# దొంగల హల్చల్



గరిడేపల్లి మేజర్ న్యూస్ః గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం రాత్రి దొంగలు హల్చల్ చేశారు. తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనానికి పాల్పడ్డారు. గరిడేపల్లికి చెందిన రైస్‌మిల్ యజమాని రామచంద్రరావు, గట్టుకుల సత్యనారాయణరెడ్డి, కాజా మోయినుద్దీన్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారు. మొత్తంగా రెండు లక్షల నగదు, తులం బంగారం పోయినట్లు గరిడేపల్లి ఎస్సై సైదులు తెలిపారు. దొంగలను అతి త్వరలో పటుకటకుంటామని, క్లూస్ టీం ద్వారా దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

# రైతు రుణమాఫీ వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్

గరిడేపల్లి మేజర్ న్యూస్ః గరిడేపల్లి రైతు వేదిక నందు మధ్యాహ్నం మూడు గంటలకు వీడియా కాన్ఫరెన్స్ ద్వారా రైతు రుణమాఫీ గురించి రైతుల ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష రూపాయల వరకు ఈ రోజు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీపీ ఎమ్మార్వో తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ మెమో పోయినది

మునుగోడు బస్టాండ్ నుండి ఊకొండి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ ఇంటర్ మేమో పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు దయచేసి తెలుపగలరు.

*గురిజ సాయి, తండ్రి శంకరయ్య,*
*గ్రా॥ ఊకోండి, మం॥ మునుగోడు,*
*సెల్ : 9014602725*

సూర్య

19-07-2024 శుక్రవారం

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి ఆర్.ఎం.పి, పిఎంపీల పాలాభిషేకం

## అధ్యక్షులు పప్పుల వెంకన్న



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఆర్.ఎం.పి పి.ఎం.పిలకు ఉచిత శిక్షణ ప్రకటన చేసినందుకు మండల ఆర్ఎంపి పిఎంపీల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎంపి పిఏంపిల మండల అధ్యక్షుడు పప్పుల వెంకన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్.ఎం.పి పిఎంపిలకు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందించేందుకుగాను సంబంధించిన అధికారుల కు జీవో చేయమని సూచన చేయడం జరిగిందని తెలిపినారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్ఎంపి, పీఎంపీల అపరిస్కృతంగా ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసినారు. కార్యక్రమములో ప్రధాన కార్య దర్శి పూసపల్లి బిక్షం, ఉపాధ్యక్షులు కత్తు రోజు కాంతయ్య, జోనల్ కోశాధికారి పులుసు శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులుబొనగిరి లక్ష్మీనారాయణ, మండల గౌరవ అధ్యక్షులు ఎస్.వి.చారి, పొదిల మల్లేష్, జెర్రిపోతుల లక్ష్మణ్ గౌడ్, పూసపల్లి శ్రీను, సంపత్, మల్లయ్య వెంకన్న లక్ష్మణ్ తదితర ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు.

# నారసింహుని సేవలో తనికెళ్ల భరణి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రిఆలయాన్ని గురువారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తన సతీమణి జన్మదిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రికి రావడం జరిగిందని, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో యాదాద్రి ఆలయాన్ని పునర్ నిర్మాణం చేపట్టిందని, ఆలయ శిల్ప కళ అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దారని, ప్రధాన ఆలయ స్వయం భూమూర్తుల దర్శనము అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందచేశారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి ఆలయాన్ని ప్రతి ఒక భక్తులు దర్శించుకోవాలని కోరారు.

# ప్రజా పాలన సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో సుజాత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు చింతపల్లి ఎంపీడీ వో సుజాత అన్నారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి గ్యాసు, ఎలక్ట్రిసిటీస్ సబ్సిడీ వివరాలు తప్పుగా నమోదు అయితే ప్రజాపాలన సహాయ కేంద్రం ద్వారా సరిచేసుకోవచ్చని ఆమె తెలిపారు. అదేవిధంగా చింతపల్లి మండ లంలోని వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామాలలో వాట్సాప్ ద్వారా ప్రజలకు తెలియజేశారు.

# రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

నల్గొండ జిల్లా బ్యూరో



రుణమాఫీ పొందిన వివిధ జిల్లాల రైతులతో వీడియా కాన్ఫరెన్స్‌లో సీఎం రే వంత్‌రెడ్డి, మంత్రులతో కలిసి పాల్గొన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీపక్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్ రె డ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆశాలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్‌లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి నుండి ఎట్టి చాకిరి చేస్తున్న ఆశాలకు, ఏఎన్ఎం, జిఎన్ఎంలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించా లని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. గురువారం మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18000 వేలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలకు నష్టం కలిగించే పరీక్ష పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఇన్సూరెన్స్ జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. ఐదు లక్షల చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.మూడు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని,ఆశాలకు పనిబారం తగ్గించాలని జాబ్ చార్జ్ ఇవ్వా లన్నారు. జిల్లా అధికారులు ఆశాలతో స్కూటమ్ డబ్బాలను మోపించకూడదని ప్రభుత్వం నిర్దిష్టమైన సర్కులర్ జారీ చేయాలని ఆయన అన్నారు. అనేక సంవ త్సరాల నుండి పెండింగ్లో ఉన్న రిజిస్టర్‌ను అత్యంత తొందరగా ప్రింట్ చేసి ఆశాల కు అందించాలని ఆయన అన్నారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాబోయే కాలంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జులై 2021 నుండి డిసెంబర్ 6 వరకు ఆరునెల పిఆర్‌సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు చండూరు మండల కన్వీనర్లు వరికుప్పల ముత్యాలు, జెర్రీపోతుల ధనంజయ గౌడ్,ఆశా వర్కర్ల సంఘంజిల్లా ఉపాధ్యక్షులురమావత్ కవిత, జిల్లా కమిటీ సభ్యులు జంపాల వసంత, నీల జ్యోతి, పద్మ, లలిత, పందుల పద్మ, అందుగుల యాదమ్మ, పోలే మమత, మునుగోటి కవిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేప ట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్స వమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శ న నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురు వారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 13,81,128.

# స్వర్ణగిరిలో కొలువై ఉన్న స్వామి వారి మేలు కొలుపు



భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరిపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని మేలుకొల్పుతు గురువారం ఉదయం 5 గంటలకు వేద పండితులు సుప్రభాత సేవ నిర్వహించారు.అర్చకులు వేయి నామాలను పఠిస్తు ఉదయం 7 గంటలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన కార్యక్రమమును నిర్వహించారు. ఉదయం పూజానంతరం మూల విరాట్టు ధోతి, ఉత్తిరీయంలో బంగారు వాకిలి ముందు మంటపంలో తిరుప్పావడ సేవను ఆర్జిత సేవగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల, వేద మంత్రోచ్చారణల మధ్య గురువారం స్వర్ణగిరీశుని నిత్య కళ్యాణ మహోత్సవం జరిగింది.ఈ సందర్భంగా గురువారం ప్రముక నటులు సినీ సంగీత దర్శకులు తనికెళ్ళ భరణి కుటుంబం స్వామి వారిని దర్శించుకున్నారు. గురువారం రోజు మధ్యాహ్నం తరువాత నిత్యాన్న ప్రసాదం భక్తులు వేల సంఖ్యలో స్వీకరించారు.

# ఆర్ఎంపి వైద్యులకు గుర్తింపు కల్పించిన రేవంత్‌రెడ్డికి ధన్యవాదములు

## ఊట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆర్ఎంపీ గ్రామీణ వైద్యులను దృష్టిలో పెట్టుకుని సమావేశం లో చర్చించడం హర్షనీయమని ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు డా. ఊట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా నాటి నుండి నేటి వరకు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అనంతరం వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం పక్కన పెట్టడంతో గత పది సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపీలు, పీఎంపిలను గుర్తించి శిక్షణ ఇవ్వాల్సిందిగా సంబంధిక అధికారులకు గుర్తుచేయడం శుభపరిణామం అన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్లను ఇవ్వాల్సిందిగా అధికారులను కోరడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రుణమాఫీ సంబరాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కాపుగల్లులో రైతు వేదిక ఆవరణలో రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. తూమాటి వరప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, నంబూరి సూర్యం, నలజాల శ్రీనివాసరావు, రఘుపతి, ఏఓ రజని, సైదా నాయక్, ఇర్లా సీతారాంరెడ్డి, రేవూరి వెంకటాచారి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నం పాపిరెడ్డి ఆధ్వర్యంలో



రామలక్ష్మీపురంలో రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ దంపతుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కన్నారెడ్డి, నరసింహారెడ్డి, కొప్పుల లక్ష్మారెడ్డి, లతీఫ్, చిన వెంకటరెడ్డి, వీర నాగిరెడ్డి, రామయ్య, వెంకటరెడ్డి, నాగిరెడ్డి, లింగయ్య, బాబు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

**మునుగోడు :** ప్రతి రైతును ఋణ విముక్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని



ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షలు ఋణ మాఫీ విడుదల కార్యక్రమంలో భాగంగా రైతు ఋణ మాఫీ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణ సంచా కాల్చి శుభాకంక్షలు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొనీ రైతులు ఎడ్ల బండి ఎక్కి తోలారు.అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఋణ మాఫీ నిధుల విడుదల దృశ్య మాధ్యమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో మార్లు ఋణ మాఫీ చేస్తానని మాట ఇచ్చి సరిగ్గా రైతులను నిండా ముంచారని విమర్శించారు. గత 10 సంవత్సరాల కాలంలో ఒకేసారి ఋణ మాఫీ చేయలేదన్నారు. ఇది భారత దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం ఋణ మాఫీ సీఎం రేవంత్ రెడీ చేశారన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని గుర్తుకు చేశారు. తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఋణ విముక్తి చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మండల వ్యాప్తంగా 2967 మంది రైతులకు ఒకేసారి లక్ష లోపు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వం ధ్యేయమ అన్నారు.రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని విడతల వారీగా మాఫీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత, రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్,జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,వ్యవసాయ శాఖ ఏడీఏ ఎల్లయ్య, మండల తహసీల్దార్ ఏం.నరేందర్, ఎంపిడిఓ కెంపూజ ,వ్యవసాయ అధికారి సూదగాని శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగోని నరసింహ గౌడ్, శశాంక ,మౌనిక,మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు జాజుల అంజయ్య గౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జక్కలి శ్రీనివాస్ యాదవ్, ఆరేళ్ల సైదులు,సాగర్ల లింగస్వామి యాదవ్, మాధగోని దేవలోకం,నిమ్మల స్వామి, కాటం వెంకన్న, మాధగోని రుషికేష్ గౌడ్, జాజుల సత్యనారాయణ గౌడ్, వట్టికోటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** రైతు రుణమాఫీ 2024 నిధులు విడుదల సందర్భంగా కాంగ్రెస్



శ్రేణులు రైతులు సంబరాలు జరుపుకున్నారు. లక్ష రుణమాఫీ సందర్భంగా చింత పల్లి ఎక్స్ రోడ్‌లో బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రావణ కుమారి, రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా రైతు వేదికలో ముఖ్యమంత్రి సంభాషణను విన్నారు. రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**యాదగిరిగుట్ట :** రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో తెలిపినట్లుగానే తెలంగాణ



రాష్ట్రంలో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ధన్యవాదాలు తెలుపుతూ గురువారం యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వరకు ర్యాలీగా వెళ్లి స్వామివారి పాదాల చెంత ముఖ్యమంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి జిల్లా మంత్రివర్యులు ఎమ్మెల్యేకి, ఎంపీకి పాలాభిషేకం చేసిన పార్టీ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు భండరపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమేంధర్ గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గౌళికర్ అరుణ రాజేష్, గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, బిట్టు సరోజ హరీష్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ తాడపత్రి ఆంజనేయులు, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, ములుగు శ్రీరాములు, గుండు జ్యోతి గౌడ్, గుండ్లపల్లి నరసింహ గౌడ్, గుడ్ల నరేష్ కుమార్, బరిగి రామచందర్, కౌకుంట్ల బాల్రెడ్డి, పన్నీరు భరత్ కుమార్, గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, కేసరి బాలరాజ్ గౌడ్, భాస్కర్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** దేశ చరిత్రలో ఋణ మాఫీ ఒక చరిత్రాత్మకం అని కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చల్మెడ గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి రైతు ఋణ మాఫీ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రెండు లక్షల ఋణ మాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా లక్ష లోపు ఋణ మాఫీ దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని పండుగ రోజు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతు పక్ష పాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య, కొంక చంద్రయ్య, కొంక శంకర్, కర్నాటి రామకృష్ణ, లాలయ్య, పగిళ్ళ యాదయ్య, పగళ్ళ శ్రీరాములు, పిఏసీఎస్ డైరెక్టర్ కొంక జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



**వలిగొండ :** తన నియోజక వర్గంలో సుమారు 9వేల మంది రైతులకు రైతు




రుణమాఫీ జరుగుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెల్పారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నాయకులు,రైతుల మద్య ఘనంగా నిర్వహించారు.రైతు రుణమాఫీ మాఫీ కార్యక్రమములో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుండి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు రైతులతో కలసి ఎండ్ల బండి మీద రైతు వేదిక వరకు పోయి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరేన్స్‌ను ప్రారంబించి తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాటలాడుతు తన నియోజక వర్గం భువనగిరిలో 9వేల రైతులకు రుణయాఫీ జరుగుతుందని తెల్పారు. గతంలో కేసిఆర్ అడ్డమైన ప్రాజెక్ట్‌లు కట్టి రాష్ట్రంను అదోగతి పాలుచేసారని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్‌కు వచ్చిన సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీని నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేసాడు అని తెల్పారు. ఆనాడు వైయస్ రాజశేఖర్రెడ్డి హయంలో రుణమాఫీ జరుగుతే నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదగా రైతులకు రుణమాఫీ చేసారని తెల్పారు. కేవలం రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రుణమాఫీ అవుతుందని తెల్పారు.

**భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం తెలంగాణ రైతులకు ఒక లక్ష



పంట రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినందుకు భువనగిరి మండల పరిదిలోని అనాజీపురంలోని రైతు వేదిక వద్ద మండల కాంగ్రెస్ ఆద్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుఃభం అనిల్ కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వమించారు. అనంతరం టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు చిక్కుల వెంకటేశం, వర్కింగ్ ప్రసిడెంట్ పాశం శివానంధ్, తోటకూర వెంకటేష్ యాదవ్, ఎల్లంల జంగయ్య యాదవ్, బాబురావు, పిట్టల రజిత, సుక్క స్వామి,మైలారం వెంకటేశం, పాల్గోన్నారు.

**మర్రిగూడ :** భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి అమలు చేస్తున్న రైతు రుణమాఫీతో మండలంలో ఇటు వ్యవసాయ అధికారులు, అటు కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం నిర్వహించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మర్రిగూడ బస్టాండ్ నుంచి డప్పు చప్పుల్లతో రైతన్నల ఆనంద హోలీలతో రైతు వేదిక వరకు ప్రజలు ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి తమ రుణమాఫీని రేవంత్‌రెడ్డి సర్కారు పకడ్బందీగా అమలు చేశారని వారు ఆనందం వ్యక్తం చేశారరు. అనంతరం వ్యవసాయ అధికారులు రైతులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, శివన్నగూడ సొసైటీ బ్యాంక్ చైర్మన్ బలం నరసింహ, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, మండల వ్యవసాయ అధికారి హేమలత, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, విజయ్ కుమార్, పావని, సుజాత ధరణి, జ్యోతి, ప్రియాంక, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు,.



# పిల్లలు లేని తల్లిదండ్రులు తెలుగు రాష్ట్రాల్లో ఉండకూడదు

- ఫెర్టీ 9 ఆధ్వర్యంలోఘనంగా ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం
- టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచార లోగో ఆవిష్కరణ
- ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని, పిల్లలు లేని తల్లిదండ్రులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉండకూడదు అనేదే తమ ఉద్దేశమని ఫర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి అన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టుగెదర్ ఇన్ ఐ వి ఎఫ్ ప్రచార లోగోను డాక్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి మాట్లాడారు.. మెడికల్ రంగంలో సంభవించిన విప్లవాత్మకమైన మార్పుల వలన సంతానం లేని తల్లిదండ్రులు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. సంతానలేమికి దంపతులు ఇద్దరిలో సమస్యలు ఉంటాయనే విషయాన్ని వారు గుర్తించాలన్నారు. మెడికల్ రంగంలోని ఐ వి ఎఫ్ ద్వారా సంతానం పొందే అవకాశం ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఐ వి ఎఫ్ పద్ధతి ప్రజలందరికీ తెలిసే విధంగా ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా విస్తృతమైన అవగాహన ప్రచారాన్ని కల్పిస్తున్నామన్నారు. వీధి నాటకాలు, మ్యూజిక్ ఆఫ్ హోప్ పేరుతో ఫెర్టి 9 ట్యూన్ ను ప్రజలకు పరిచయం చేస్తున్నామని అన్నారు. టుగెదర్ ఇన్ ఐ వి ఎఫ్ ప్రచారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అంతట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో దాదావు 28 మిలియన్ల జంటలు సంతాన ఉత్పత్తి సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. దీనికి కారణం విభిన్నమైన జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి, ఊబకాయం, ఇతర వైద్య పరిస్థితిలే అన్నారు. వంధ్యత్వ సమస్యలు రాను రాను సమాజంలో పెరిగిపోతున్నాయని అన్నారు. తాము రెండు తెలుగు రాష్ట్రాలలో ఐవిఎఫ్ ని మరింత అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు డాక్టర్ జ్యోతి సి బుడి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెడికల్ డాక్టర్లు, ఇతర హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీని మరిచిన ప్రభుత్వంపై పోరాట సైరన్ మోగించిన రెండవ ఏఎన్ఎంలు

- రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసేవరకు పోరాటం ఆగదు
- కమీషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 17 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే అంతవరకు ఏఐటియుసి పోరాడుతూనే ఉంటుందని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా వెల్లడించారు. రెండవ ఏఎన్ఎం లను బే షరతుగా రెగ్యులర్ చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, యాప్ లను మెర్జ్ చేసి పని ఒత్తిడి తగ్గించాలని తదితర డిమాండ్స్ తో ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ఎన్ హెచ్ ఎం కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నరసింహా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో వీళ్లను రెగ్యులర్ చేయాలని ఎన్నోసార్లు పోరాటం చేసామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన సమ్మె సందర్భంగా ప్రస్తుత అధికార పక్ష నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాలను సందర్శించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మిమ్మల్ని కచ్చితంగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యేలను, ఎంపీలను , మంత్రులను కలిసామని, చివరికి ప్రజా భవన్ కు వెళ్లి సీఎం ఓలో కూడా వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో



నేడు ధర్నాకు దిగాల్సి వచ్చింది అన్నారు. రెండవ ఏఎన్ఎంల ఏ సమస్యలు పరిష్కరించే అంతవరకు ఏఐటియుసి విశ్రమించబోదన్నారు. రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. గత సంవత్సరంలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని ,ఇంతవరకు ఆ కమిటీనీ సమావేశం పరచలేదన్నారు. పరీక్ష రాయటానికి అవకాశం లేనటువంటి 53 ఏండ్లు దాటిన ప్రతి వారికి రిటైర్మెంట్ అయ్యే సమయంలో రూ. 5 లక్షలు లైఫ్ టైం గ్రాట్యుటీ నీ అందించాలన్నారు. యుపిఎస్సి లో పనిచేసే ఏఎన్ఎంలు అధిక పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. పిహెచ్సి లలో, యూపీఎస్సీలలో ఓకే ఏఎన్ఎం పనిచేస్తున్న సబ్ సెంటర్ కు అదనంగా రూ.10 వేల వేతనాన్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ అందించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెండవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు పి పద్మ, పి జయమ్మ, ఉపాధ్యక్షురాలు హారతి, రాష్ట్ర నాయకు రాళ్లు , రాజేశ్వరి, గుణవతి , తమ్మిశెట్టి జయమ్మ, యధాలక్ష్మి, పాయం సరోజ, పాయం బాలనాగమ్మ , భూక్య జ్యోతి, సరిత, సావిత్రి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేసి చూపించాడు




మియాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు రుణమాఫీ లో భాగంగా లక్ష లోవు ఉన్న రైతు రుణాల మాఫీ చేయడం జరిగిందిఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో పీసీసీ ప్రతినిధి సత్యం రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ రైతు రుణమాఫీ దళితులకు మూడు ఎకరాల భూమి జాబ్ క్యాలెండర్ డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో ప్రజలని మోసం చేసి వారి కుటుంబ అభివృద్ధి తప్ప తెలంగాణ సమాజాన్ని ఏనాడు పట్టించుకోలెదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ జమీర్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ మియాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇలియాస్ షరీఫ్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నడిమింటి కృష్ణ సేవాదల్ అధ్యక్షులు శేఖర్ సీనియర్ నాయకులు లతీఫ్ మోయిన్ సత్తార్ జాహీర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పటేల్ ఖాజామేరాజ్ తోస కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అభినందన



సింగిడి వ్యవస్థాపకులు డీఆర్కే విశ్వకర్మ తో కలసి మలేషియా కళాకారుల బృందం రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ను కలిసారు. కళాకారులను మంత్రి అభినందించారు,
**–ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్న్యూస్**

## సమస్యల పరిష్కారం కోసం మంత్రులను కలిసిన బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ నేతలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని రెస్టారెంట్ మరియు బార్ లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను రెస్టారెంట్ మరియు బార్ ఓనర్స్ అసోసియేషన్ నేతలు గురువారం వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రెస్టారెంట్ మరియు బార్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డిలు తమ సమస్యలను మంత్రుల వద్ద ఏకరువు పెట్టారు.. వైన్ షాప్ ఫర్మిట్ రూమ్ రూల్స్ మార్చాలని, బారు బారుకు మధ్య దూరం పెంచాలని, బార్ లైసెన్స్ రెన్యువల్ విధానాన్ని ఆటో రెన్యువల్ గా కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉండేలా చూడాలని కోరారు. వైన్ షాపుల సమయాన్ని ఉదయం 11 గంటలకు రాత్ర 10 గంటల వరకు ఉండేలా చూడాలని కోరారు. బార్ షాపుల పక్కన బెల్ట్ షాపులను లేకుండా చూడాలని, సెలవు దినాలను తగ్గించి లైసెన్స్ ఫీజును బందుల సమయాల్లో రిఫండ్ ఇచ్చేలా చూడాలని మంత్రులను కోరారు. సమస్యలు విన్న మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మరియు చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారీ కెలా నరేష్ ఆధ్వర్యం లో సిఎం.రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద పాలబిషేకం చేశారు. కార్యక్రమం లో అభిషేక్ రెడ్డి, తరుణ్, హరిధర్, పర్మేష్ తదితరులు పాల్గొన్నారు.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్**

# ఎలైట్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభం

## – అతిపెద్ద కాలేజియేట్ స్లామ్ షోడౌన్ నేషనల్స్ – ఈ లీగ్ ఈనెల 21వ తేదీ వరకు..



సోమాజిగూడ/మేజర్ న్యూస్: యువ క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా కాలేజియేట్ స్లామ్ షోడౌన్ (సీఎస్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్లోని డ్రీమ్ బాస్కెట్బాల్ అకాడమీలో ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ ప్రారంభమైంది. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ప్రతిభను ఒకచోట చేర్చే వేదిక ఇది. ఈ ఈవెంట్ ఈనెల 21వ తేదీ వరకు జరగనుంది. పన్నెండు లక్షల రూపాయల ప్రైజ్ ఉంది. ఇందులో వురుష విజేతలకు ఆరు లక్షలు, మహిళా విజేతలకు ఆరు లక్షలు ఇవ్వనున్నారు. ఇండియాలోని నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్ అంతటా ఒక నెల అంతా జోనల్ పోటీల తరువాత, ఫైనల్ షోడౌన్కు వేదిక సిద్ధమైంది. ఈ ఓపెన్ టోర్నమెంట్లో భారతీయ బాస్కెట్బాల్ కమ్యూనిటీ నుంచి అద్భుతమైన భాగస్వామ్యానికి సాక్ష్యమిచ్చింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాల విద్యార్థుల అభిరుచి, నైపుణ్యాలను ప్రదర్శించింది. నేషనల్స్లో వురుషుల విభాగంలో ప్రతి జోన్ నుంచి ఛాంపియన్లు, రన్నరప్లు, మహిళల విభాగంలో ప్రతి జోన్ నుంచి ఛాంపియన్లు ఉంటారు.

ఈ సందర్భంగా ఎలైట్ ప్రో బాస్కెట్బాల్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ సీఈవో సన్నీ భండార్కర్ మాట్లాడుతూ యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇది భారతీయ బాస్కెట్బాల్ భవిష్యత్తు వేడుకగా మారుతుందని చెప్పారు. అత్యుత్తమ విశ్వవిద్యాలయ క్రీడాకారులు ఈ స్థాయిలో పోటీపడడాన్ని చూసి సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ అథ్లెట్లు జాతీయ వేదికపై పోటీ పడేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశమన్నారు. రౌండ్ రాబిన్ ఆకృతిని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇది ఛాంపియన్లను నిర్ణయించడానికి ఉత్కంఠభరితమైన పోటీతో ముగుస్తుందన్నారు. ఈ టోర్నమెంట్ కేవలం పోటీకి సంబంధించినది కాదన్నారు. భారత బాస్కెట్బాల్ భవిష్యత్తును సుగమం చేయనుందని తెలిపారు. అత్యుత్తమ కాలేజియేట్ ఆటగాళ్లను ఒకచోట చేర్చడం ద్వారా సీఎస్ఎస్ నేషనల్స్ యువ క్రీడాకారులు కళాశాల క్రీడల నుంచి ప్రొఫెషనల్ లీగ్లకు మారడానికి ఒక మార్గాన్ని రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఇది భారతీయ బాస్కెట్బాల్లో స్థిరమైన అభివృద్ధి, శ్రేష్ఠతను నిర్ధారిస్తుందని తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్మన్‌గా నేరేళ్ల శారద ప్రమా ణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సీని యర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చం పాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , చైతన్య రెడ్డి, జైపాల్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# రైతులకు 2 లక్షలు రుణమాఫీ సాహసోపేత నిర్ణయం

### ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక

ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో గత ప్రభుత్వం చేసిన అప్పులు,, ఖాళీ అయిన ఖజానా తో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలోయుంచుకొని రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేయదాన్ని సహసో పేత నిర్ణయంగా రైతులు అభివర్ణించారు.,రైతన్నలకు రుణమాఫీ పండుగ. నేరుగా రైతుల రుణ ఖాతాలో డబ్బు జమ ఏకకాలంలో 31 వేలకోట్ల రైతు రుణాలను మాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు పాలాభిషేకం చేశారు. రైతులు దేశానికి వెన్నుముక అని ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలబడాలని ,దృఎడ సంకల్పంతో రైతులకు రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకొని ఎన్నికల లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని ,అల్వాల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు . పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొ న్న వారు నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, సి. యల్. యాదగిరి, సంతో ష్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాజసింహ రెడ్డి, నరేష్, కేబుల్ శేఖర్,సందీప్, పద్మ, విజయలక్ష్మి, విమల, లక్ష్మి, పి.బి. రాజు,వెంకట్, రాజేందర్, సత్యం,సుధాకర్ రెడ్డి,పాల్గొన్నారు



# ఘనంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలకు పాలాభిషేకం



దుండిగల్ మేజర్ న్యూస్ : ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఋణ మాఫీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రకటించినందున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రివర్గ సభ్యులకు రైతాంగం తరవున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం . అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సదానందం, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బొంగునూరి కిశోర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాకింది సురేశ్, అర్కల విజయ్ గౌడ్, పరశురాం గౌడ్, బత్తుల చిరంజీవి, మిద్దెల సీతారాం రెడ్డి, బండ్ల విజయ్ కుమార్, నిరంజన్, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం కృషి చేస్తున్నారని ఇందులో భాగంగానే రైతు రుణమాఫీ చేసిందనీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ హామీని నెరవేర్చిందని, రూపాయి రూపాయి పోగేసి.. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకేసారి 31వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫి చేసి దేశంలోని సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. తొలి విడత రైతు రుణమాఫీతో 11 లక్షల 50 వేల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన, అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మారెడ్డి, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బొబ్బ రంగారావు, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, మోతె శ్రీనివాస్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు ..**

కాంగ్రెస్ నాయకుడు రషీద్ అహ్మద్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు గురు వారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా రెడ్డి, రషీద్, గుమస్తా మధు, ఖాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడలో రామేశ్వరీ సిల్క్సను ప్రారంభించిన ఈటల రాజేందర్

హైదరాబాద్, మేజర్ న్యూస్: హబ్సిగూడలో ని స్ట్రీట్ నెంబర్ 8 లో నూతనంగా ఏర్పాటు చేసిన రామేశ్వరీ సిల్క్స నుమల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుల ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ఈటెల తో పాటు మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ పరమేశ్వర్ రెడ్డి, బిజెపి హబ్సిగూడ డివిజన్ ఇన్ చార్జీ మరినేని ఫణింద్ర, హబ్సిగూడ డివిజన్ బిజెపి కార్పోరేటర్ చేతన హరీష్ లు కూడా హాజరయ్యారు. మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మన్నికైన ఉత్పత్తులను అందించినప్పుడే వినియోగ దారుల మన్న లను చూడ కోరుతారని ఆయన అన్నారు నిర్వాహకులు మాటేటి దుర్గం ప్రకాష్ మరియు సునీత, మాటేటి సాయి కుమార్, ఉమా మహేశ్వరి లు మాట్లాడుతూ సిల్క్ వస్త్ర ఉత్పత్తుల రంగంలో అనుభవం ఉన్న తాము హౌజ్ ఆఫ్ వెడ్డింగ్ కలెక్షన్ కాన్సెప్ట్ తో ఏర్పాటు చేసిన రామేశ్వరీ సిల్క్స లో పట్టు, బ్రేడల్, కంచిపట్టు, పోచంపల్లి , ఉప్పాడ, గద్వాల్ లతోపాటు లెహంగాస్, కుర్తీ అండ్ మెటీరియల్, డిజైనర్ శారీస్ వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని వివరించారు.

### ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఐఐఆర్ఎఫ్ ద్వారా తెలంగాణ, హైదరాబాదులో నెంబర్ వన్ ర్యాంకింగ్ పొందిన చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇటీవల ఐబిడిపి, కేంబ్రిడ్జ్ ఐజిసిఎస్ఈ, సీబీఎస్ఈ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధించినట్టు అంతర్జాతీయ విభాగం ప్రిన్సిపాల్ సంచిత రాహా, తెలిపారు.

ఐబీడీపీ మే 2024 పరీక్షలో, 95 మంది విద్యార్థుల బృందంలో, పాఠశాల ఈ సంవత్సరం సగటు 34 స్కోర్ను సాధించి, ప్రపంచ సగటు 30.32ని అధిగమించిందన్నారు. ముఖ్యంగా 15 మంది విద్యార్థులు 40 గ్రేడ్ పాయింట్లకు పైగా సాధించారన్నారు. అత్యుత్తమ ప్రదర్శనకారులైన స్పృహ డియో, ఆమని సుసానా మద్దుకూరి 45కి 44 సాధించారన్నారు. కేంబ్రిడ్జ్ ఐజిసిఎస్ఈ 2024 పరీక్షల్లో 186 ఏ ప్లస్, 183 ఎ ఎంట్రీలతో అన్ని సబ్జెక్టులలో నూరు శాతం ఉత్తీర్ణత రేటు సాధించిందన్నారు. అదే రీతిలో 12వ తరగతి సీబీఎస్ఈ ఫలితాలు కూడా సాధించామన్నారు. అగ్ర విద్యార్థి దర్శికా సన్వారియా 96.8 శాతం స్కోర్ సాధించగా, 86.7 శాతం మంది విద్యార్థులు 75 శాతం, అంతకంటే ఎక్కువ సాధించారన్నారు. 10వ తరగతి సీబీఎస్ఈ లో కోసం, 93 శాతం మంది విద్యార్థులు 75 శాతం అంతకంటే ఎక్కువ స్కోర్లతో ఇద్దరు 99.2 శాతం స్కోర్లు చిరెక్ విద్యార్థులు సాధించారని చెప్పారు.

# శ్రీ వివేకానంద నగర్ అధ్యక్షునిగా మస్తాన్‌రెడ్డి నామినేషన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలకు దేవరింటి మస్తాన్ రెడ్డి తన ప్రత్యర్థులతో కలిసి నామినేషన్ దాఖలు చేసారు. గతంలో కొంత మంది ఎన్నికలు జరగకుండా కోర్టును అశ్రాయించడంతో జరగవలసిన ఎన్నికలు వాయిదా పడి సుమారు నాలుగు సంవత్సరాలు ఎన్నికలు జరగలేదు. ఇప్పుడు మళ్లీ 2024లో ఎన్నికలు జరగడంతో ఈ ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ సందర్భంగా మస్తాన్రెడ్డికి మద్దతుగా మోయిన్ భాయ్, వెంకటేశ్వర్లు, రవీందర్ ముదిరాజ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్రెడ్డి, కృష్ణయ్య ముదిరాజ్, చెల్లయ్య, రాజరెడ్డి, ధర్మారావు, ఆదినారాయణ, జయరాములు, ఎమ్.జయరామ్, జి.సతీష్రెడ్డి, గణపతి, నాయుడు, సందీప్, రమేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నలుగురు ప్రజా ప్రతినిదులతో రైతు సంబరాలు

## రైతులేవ్వరికి సమాచారం ఇవ్వని అదికారులు

## మొక్కుబడిగా రైతు ఋణమాపి సంబరాలు





డిండి, మేజర్‌న్యూస్ ; ఎంతో ప్రతిస్టాత్మకంగా కాంగ్రేస్ ప్రభుత్వం చేపట్టిన రైతు వ్యవసాయ ఋణ మాపి అమలుచేయడంతో రైతుల సంబరాలు రాష్ట్రమంతట అంబరాన్ని అంటుతున్నాయి. రైతులతో మండల ప్రజా ప్రతినిదులతో రాష్ట్రమంతట సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం వ్వవసాయ శాఖకు ఆదేశాలు జారిచేశారు. కాని డిండి మండల ంలో వ్వవసాయాదికారుల నిర్లక్ష్యం మూలంగా సంబరాలు రైతులకు సమాచారం లేక రైతులు లేక వేలవేల పోయాయని విమర్శలున్నాయి. బుదవారం డిండి మండల కేంద్రంలోని రైతు వెదిక లో జర్గిన రైతు వ్వవసాయ ఋణమాపి సంబరాలు అనేమంది రైతులకు , ప్రజా ప్రతినిదులకు, మాజి ప్రజా ప్రతినిదులకు సమాచారం ఇవ్వనందున వారు పాల్గోనే ఆవకాశం లేక సంబరాల్లో పాల్గోనే అవకాశం లేకపోయిందని రైతులు అసంతృప్తిని వ్వక్తం చేశారు. ఎది ఎమైనా కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల వేల రైతులకు ఇచ్చిన హామిని నిలబెట్టుకొని రైతులకు ఒకేసారి రెండు లక్షల వ్వవసాయ ఋణమాపి చేయడం హర్షించదగ్గ విషయమని అందకు కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి , కాంగ్రేస్ పార్టికి దన్యవాదాలు తెలిపారు. దీనితో రైతలకు ఎంతో మేలు జర్గిందని , గతంలో ఇలా జర్గకపోవడం మూలంగా రైతులు తివ్రంగా నష్టపోయామని వారి బాదలు గుర్తుచేసుకొవడం విశేషం.ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించవల్సిన కార్యక్రమం అదికారులు నిర్లక్ష్యంతో మొక్కుబడిగా నిర్వహించడం పలు విమర్శలకు తావిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎఓ నాగేశ్వర రావు, ఎఇఒలు, ప్రజా ప్రతినిది వ్వవసాయ సహాకార సంఘం చేర్మేన్ టి.నాగార్జున్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్వతి నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ ఐ.టి.ఐలో చేరుటకు ధరకాస్తులు చేసుకొండి

## ప్రిన్సిపాల్ రాధాకృష్ణ

డిండి,మేజర్‌న్యూస్; మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలో కోప, డ్రాట్స్‌మేన్ సివిల్, ఎలక్ట్రీషన్, పిట్టర్, స్టెనోగ్రపి కోర్సులలో మిగిలన సీట్లలో చేరుటకు అర్హత కల్గిన వారు ఆన్‌లైన్ ద్వార ధరాకాస్తు చేసుకొవాలని సంస్త ప్రిన్సిపాల్ రాదాకృష్ణ బుదవారం ఓ ప్రకటనలో కోరారు. రెండవ విడత సీట్ల భర్తి కొరకు పదవ, మరియు ఎనిమిదోయ తరగతి ఏత్తిర్ణులే పద్నాలుగు సం॥రాలు నిండిన వారు ధరకాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం ఈ నేట 21 వరకు ఆవకాశం ఇచ్చిందని దాన్ని సద్దినియోగం చేసుకోని అబ్ది పోందాలని కోరారు. దరకాస్తు రిజిష్టేషన్ కోరకు పోన్ నెంబర్, పదవ తరగతి మెమొ, 4 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు బోనాపైడ్, కుల దృవికరణ పత్రాలు, మొయిల్ ఐడి , పోటోలతో ధరకాస్తు చేసుకొవాలని కోరారు. ధరకాస్తుకు ముందు 10 తరగతి మెమొ ప్రకారం ఆదార్‌కార్డులో పుట్టిన తేది వుండాలని, ఆన్‌లైన్ వేరిపికేషన్ కోసం రు॥లు 100( వంద) ఆన్‌లైన్ ద్వార నే అందజేయాలని కోరారు.

# చేనేతలను ప్రభుత్వం ఆదుకోవాలి

## గంజి మురళి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వస్త్రాల నిలువల ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలి. గంజి మురళీధర్ కోట్లాది రూపాయల విలువ కలిగిన వస్త్రాలు రాష్ట్రంలో అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వమే నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించి ఆకలి చావులు ఆత్మహత్యలను నివారించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తెలిపారు. గురువారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరపున చేనేత పవర్లూమ్ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి సమీక్షా సమావేశంలో చర్చించి అమలు చేస్తూ చేనేత పవర్ లూమ్ కార్మికులను ఆదుకోవాలని చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్‌కు ఆన్‌లైన్‌లో వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ యారన్ సబ్సిడీ నిధులను వెంటనే విడుదల చేసి (చేనేత మిత్ర) కార్మికుల ఖాతాలలో వేయాలని త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు పథకం) నిధులు 11 నెలలుగా పెండింగ్లో ఉన్నవి అవి వెంటనే విడుదల చేసి పెండింగు నిధులు అకౌంట్లో జమ చేస్తూ పథకాన్ని కొనసాగించాలని కోరారు. నేతన్న బీమా పథకాన్ని వయసుతో నిమిత్తం లేకుండా చేనేత, పవర్ లూమ్ కార్మికుల అందరికీ బీమా వర్తింపచేయాలని,రాష్ట్రంలో ఉన్న చేనేత పవర్ లూమ్ కార్మికులందరికీ పని కల్పించి కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని చేనేత సహకార సంఘాలకు, చేనేత, పవర్ లూమ్ కార్మికుల కు బ్యాంకుల ద్వారా ఇచ్చిన రుణాలన్నీ మాఫీ చేయాలని వారు కోరారు. బతుకమ్మ చీరల తరహాలో జనతా వస్త్రాల కాటన్ చీర ధోతి పేదలకు పంపిణీ చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎంవీఐ జిలాని



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోదాడ ఎంవీఐ జిలాని మైహెూమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోకులు అన్నారు. గురువారం మై హెూమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మై హెూమ్ ఎస్టేట్లో వనమాహెూ త్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్, భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్ రావు, బాలు, ప్రవీణ, పోలీసులు, డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం గ్రామస్తులు పీర్లను ఎత్తు కొని వాడవాడల గల్లి గల్లి తిరుగుతూ ఊరేగించారు. ప్రజలు పీర్లకు జట్టి కట్టి, బెల్లం, కొబ్బెర నైవేద్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామస్తులు శ్రీనివాస్, షేక్ దస్తగిరి, షేక ఇమామ్, సైదులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా

# వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు ఆహ్వానం

## లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్



కోదాడ డివిజన్, మేజర్‌న్యూస్ : 2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ వొకేషనల్ ద్వారా సర్టిఫికేట్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది అని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ అకాడమీలో కోర్సులు ల్యాండ్ సర్వేయర్(6నెలలు), బ్యూటిషన్ (6నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ (12 నెలలు) కోర్సులకు విద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటిషన్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు ఈనెల 30వ తేదీ వరకు వున్నదిఅని, మరిన్ని వివరాలకు లక్ష్యా డిస్టెన్స్ అకాడమీ నయానగర్, కోదాడ ఫోన్ నంబర్లకు 9542107771, 7981528312 సంప్రదించాలని కోరారు.

# ఏకకాల రైతు రుణమాఫీ విడుదల



హాలియా, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ రైతు వేదిక యందు 2లక్షల రూపాయల ఏకకాల రైతు రుణమాఫీ విడుదల సందర్భంగా సీఎం. రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నియోజకవర్గ ముఖ్య నాయకులు, రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి పాల్గొన్న నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ మాట్లాడుతూ చరిత్ర కనివిని ఎరగని విధంగా ఏకకాలంలో 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ ఒక లక్ష రూపాయల వరకు నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగినది. రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే మన ముఖ్యమంత్రి రేవంత్ అన్న తపన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి. ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్. జిల్లా నాయకుడు కాకునూరు నారాయణ, పాండునాయక్, మండల ఉన్నత అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈడిఎంగా చల్ల దుర్గారావు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా ఈ డిస్ట్రిక్ మేనేజర్ గా చల్లా దుర్గ రావు గురువారం బాద్యతలు స్వికరించారు. ఇక్కడ ఇప్పటి వరకు పనిచేసిన గౌతమ్ రెడ్డి జనగాం జిల్లాకు బదిలి పై వెల్లగ జనగాం నుండి నల్లగొండకు బదిలిపై దుర్గారావు వచ్చారు.